# 5. రాజకుమారులు-ఏడుచేపలు

తలతిప్పి నివ్వకుండా కఠినంగా పరీక్షలు జరిగినా, చూసీచూడనట్టు కాపీయింగ్ జరిగినా, కొంచెం కొంచెం కాపీజరిగినా, పుస్తకాలు ముందుపెట్టుకొని పరీక్షలు రాసినా, మూడు, ఐదు, ఏడు, పది గ్రేస్ మార్కులు కలిపినా పాసు కాకున్నా విసుగుచెందకుండా అన్యువల్, సప్లిమెంటరీ పరీక్షలు క్రమం తప్పకుండారాసే విద్యార్థిలా చెట్టుదగ్గరికెళ్ళాడు రమణయ్య—దోతిని దగ్గరకని కట్టుకున్నాడు... చెట్టెక్కాడు —శవాన్ని భుజంపై వేసుకొని మెల్లగా చెట్టుదిగాడు — ప్రక్కలకు కూడా తిరిగి చూడకుండా గబగబా శ్మశానం దిక్కు నడుస్తున్నాడు... శవంలోని భేతాళుడతనితో

"ఓ మనిషీ! నీవాలకం చూస్తుంటే మధ్యవయసులోనే జీవితానుభవాలు పండిన వాడిలా కనబడుతున్నావు .... నీకున్న అప్పులభారాన్ని తీర్చుకోవడానికి అన్ని ప్రయత్నాలు విఫలంకాగా నన్ను సాధించాలనుకుంటున్నావు కదూ! అన్నాడు"

'ఎవ్వరికి చెప్పుకొని ఏంలాభం—? ఎవరైనా ఆర్చేవారా? తీర్చేవారా—? రాత్రింబవళ్ళు రక్తమాంసాలు కరిగించి పనిచేసినా అప్పులు పెరుగుతున్నాయికాని ఆస్తులు పెరగడం లేదు — మరోదిక్కు ఎండ ముఖం కూడా చూడనివాళ్ళకు ఆస్తులు పెరగడం తప్ప అప్పులన్నమాటే తెలియదు—హూ—ఏం బ్రతుకులో—'' తనలో తానే అనుకున్నాడు—

భేతాళుడెంత రెచ్చగొట్టినా మాట్లాడొద్దని నడుస్తున్నాడు — "ఓ మానవుడా! నీపట్టుదల చూస్తే నాకు సంతోషంగానేవుంది —మార్గాయా

నం పోగొట్టడానికై ఓ కథ చెబుతాను విను .. " అని కథ చెప్పడం ఆరంభించాడు భేతాళుడు—

గ్రామంలో రామయ్యనే రైతుండేవాడు — తండ్రి చనిపోతూ ఇచ్చిన నాలుగెకరాల భూమితో వ్యవసాయం మొదలుపెట్టాడు - కష్టపడి పనిచేస్తూ మరింత భూమి సంపాదించుకోవాలనుకున్నాడు—ఒళ్ళుదాచుకోకుండా రాత్రింబవళ్ళు పనిచేశాడు— అయితే ఓసారి అతివృష్టి—మరోసారి అనావృష్టి—సమయానికి డబ్బులందకపోవడం— అనేక కారణాల వల్ల పంట సరిగా పండేదికాదు— ఓసారి మంచి పంటొస్తే ఇంకోసారి సున్నే — పంటపండినా ధరుండేదికాదు—

భూమినే నమ్ముకొని శక్తి వంచన లేకుండా పాటుపడుతున్నాడు... అయితే ఎంత వద్దనుకున్నా అప్పులుచేయక తప్పలేదు .... కలుపు సమయంలో, విత్తనాల సమయంలో, నాట్ల సమయంలో వడ్డీకి షావుకారు చొప్పున తెచ్చేవాడు .... పంటమీద నూటికి గిద్దెడువడ్లు వడ్డీగా, పంట పండింతర్వాత ఒకటికి ఒకటిన్నర చొప్పున తెచ్చేవాడు— అరవై శాతం వడ్డీకి, చిన్న చిన్న అప్పులైతే పదికి పదకొండు చొప్పున తెచ్చేవాడు— ఎంత వడ్డీ తీసుకుంటున్నా షావుకారే రామయ్యకు మేలు చేస్తున్నట్టు చెబుతూ అప్పిచ్చేవాడు— పంట పండింతర్వాత సంచులతో కల్లంలోకి వచ్చి బయటి ధరకంటే చాలా తక్కువ ధరకు ధాన్యం కొలుచుకుపోయేవాడు — లెక్కల్లోనూ, అర్థమ్మొక్కటి కొలతల్లోనూ. ఇచ్చేటప్పుడు చిన్నకుంచం, తీసుకునేప్పుడు పెద్దకుంచెం వాడుతూ మోసగించేవాడు—

ప్రైవేటప్పులతో రామయ్య విసిగున్న సమయంలో గవర్నమెంటు అప్పులగూర్చి చెప్పాడు కారోబారి — ప్రభుత్వ బేంకులనుండి రైతుకు

తక్కువ వడ్డీకి, సులభవాయిదాల్లో చెల్లించే అప్పులు దొరుకుతున్నాయని తెలుసుకున్నాడు—తన కష్టాలు గట్టెక్కినట్టు తలచి గవర్నమెంటప్పులు తీసుకోవటం ప్రారంభించాడు — క్రాఫ్‌లోన్, పూడికలోన్, ఎరువుల కొనడానికిలోన్. ఎల్ ఎమ్ బి.లోన్. కోఆపరేటివ్ బ్యాంక్‌లోన్ తీసుకోసాగాడు—అయితే కొద్ది రోజులకతనికి ప్రభుత్వ, ప్రైవేట్ అప్పులకు పెద్దగా తేడాలేనట్టు, కనబడసాగింది—ప్రభుత్వ రేటు తక్కువే అయిన రెండప్పులకు భేదంలేనట్టు గమనించి రామయ్య ఆశ్చర్యపోయాడు — ఒక్కోసారి ప్రైవేట్ అప్పులే నయమనికూడా అనుకునేవాడు"—

కథచెప్పడం ఆపాడు భేతాళుడు—

వడ్డీరేటులో గవర్నమెంటు, ప్రైవేట్ అప్పులకు చాలా భేదమున్నా రెంటిమధ్య రామయ్యకు తేడా ఎందుకు కనబడలేదు? షావుకారితో పీడింపబడ్డా ఆ అప్పేనయమని ఎందుకనుకున్నాడు—? తుదకు రామయ్య ఏం చేసుంటాడు—?

ఈ ప్రశ్నలకు జవాబులు తెలిసీ చెప్పకపోయావో నువ్వు మరింత అప్పుల ఊబిలో కూరుకుపోయెట్టు శపిస్తాను —' అని భేతాళుడే మళ్ళీ ఇలా అన్నాడు—

"నా ప్రశ్నలకు జవాబులు తెలుసుకోవడానికి చిన్న క్లూలాంటి దిస్తాను—ఒకరాజు—రాజుకేడుగురు కొడుకులు—వేటకెళ్ళారు. ఏడు చేపలు తెచ్చారు—ఎండపేసారు...అందులో ఒకచేప ఎండలేదు —ఈ కథనాసీ తెలిసే వుంటుంది—రాజు కొడుకులేంటి చేపలు తేవడమేంటని ప్రశ్నిస్తావేమో! ఈ కాలంలోనూ దయ్యాలు, భూతప్రేతలు, పునర్జన్మల గూర్చి కథలొస్తున్నాయి—కొద్ది రోజుల్లోనే పేదవాడు కోటీశ్వరుడవుతున్న కథలొస్తున్నాయి... పడవలాంటికారున్న హీరోయిన్ సైకిల్

సం పోగొట్టడానికై ఓ కథ చెబుతాను విను .. " అని కథ చెప్పడం ఆరంభించాడు భేతాళుడు___

గ్రామంలో రామయ్యనే రైతుండేవాడు — తండ్రి చనిపోతూ ఇచ్చిన నాలుగెకరాల భూమితో వ్యవసాయం మొదలుపెట్టాడు - కష్టపడి పనిచేస్తూ మరింత భూమి సంపాదించుకోవాలనుకున్నాడు___ఒళ్ళుదాచుకోకుండా రాత్రింబవళ్ళు పనిచేశాడు___ అయితే ఓసారి అతివృష్టి___మరోసారి అనావృష్టి___సమయానికి డబ్బులందకపోవడం — అనేక కారణాల వల్ల పంట సరిగా పండేదికాదు___ ఓసారి మంచి పంటొస్తే ఇంకోసారి సున్నే — పంటపండినా ధరుండేదికాదు___

భూమినే నమ్ముకొని శక్తి వంచన లేకుండా పాటుపడుతున్నాడు... అయితే ఎంత వద్దనుకున్నా అప్పులుచేయక తప్పలేదు .... కలుపు సమయంలో, విత్తనాల సమయంలో, నాట్ల సమయంలో వడ్డీకి సావుకారు చొప్పున తెచ్చేవాడు .... పంటమీద నూటికి గిద్దెడువడ్లు వడ్డీగా, పంట పండింతర్వాత ఒకటికి ఒకటిన్నర చొప్పున తెచ్చేవాడు_ ఆరవైశాతం వడ్డీకి, చిన్న చిన్న అప్పులైతే పదికి పదకొండు చొప్పున తెచ్చేవాడు_ ఎంత వడ్డీ తీసుకుంటున్నా షావుకారే రామయ్యకు మేలు చేస్తున్నట్టు చెబుతూ అప్పిచ్చేవాడు___ పంట పండింతర్వాత సంచులతో కల్లంలోకి వచ్చి బయటి ధరకంటే చాలా తక్కువ ధరకు ధాన్యం కొలుచుకుపోయేవాడు — లెక్కల్లోనూ, అడుగ్నొక్కటి కొలతల్లోనూ. ఇచ్చేటప్పుడు చిన్నకుంచం, తీసుకునేప్పుడు పెద్దకుంచెం వాడుతూ మోసగించేవాడు_

ప్రైవేటప్పులతో రామయ్య విసిగున్న సమయంలో గవర్నమెంటు అప్పులగూర్చి చెప్పాడు కారోబారి — ప్రభుత్వ బేంకులున్నంది రైతుకు

తక్కువ వడ్డీకి, సులభవాయిదాల్లో చెల్లించే అప్పులు దొరుకుతున్నాయని తెలుసుకున్నాడు_తన కష్టాలు గట్టెక్కినట్టు తలచి గవర్నమెంటప్పులు తీసుకోవటం ప్రారంభించాడు — క్రాఫ్‌లోన్, పాడికలోన్, ఎరువుల కొనడానికిలోన్, ఎల్ ఎమ్ బి.లోన్, కోఆపరేటివ్ బ్యాంక్‌లోన్ తీసుకోసాగాడు—అయితే కొద్ది రోజులకతనికి ప్రభుత్వ, ప్రైవేట్ అప్పులకు పెద్దగా తేడాలేనట్టు, కనబడసాగింది — ప్రభుత్వ రేటు తక్కువే అయిన రెండప్పులకు భేదంలేనట్టు గమనించి రామయ్య ఆశ్చర్యపోయాడు — ఒక్కోసారి ప్రైవేట్ అప్పులే నయమనికూడా అనుకునేవాడు"—

కథచెప్పడం ఆపాడు భేతాళుడు—

వడ్డీరేటులో గవర్నమెంటు, ప్రైవేట్ అప్పులకు చాలా భేదమున్నా రెంటిమధ్య రామయ్యకు తేడా ఎందుకు కనబడలేదు? షావుకారితో పీడింపబడ్డా ఆ అప్పేనయమని ఎందుకనుకున్నాడు—? తుదకు రామయ్య ఏం చేసుంటాడు— ?

ఈ ప్రశ్నలకు జవాబులు తెలిసీ చెప్పకపోయావో నువ్వు మరింత అప్పుల ఊబిలో కూరుకుపోయేట్టు శపిస్తాను —' అని భేతాళుడే మళ్ళీ ఇలా అన్నాడు—

"నా ప్రశ్నలకు జవాబులు తెలుసుకోవడానికి చిన్న క్లూలాంటిదిస్తాను—ఒకరాజు—రాజుకేడుగురు కొడుకులు—వేటకెళ్ళారు. ఏడు చేపలు తెచ్చారు—ఎండవేసారు...అందులో ఒకచేప ఎండలేదు —ఈ కథనీ తెలిసే వుంటుంది—రాజు కొడుకులేంటి చేపలు తేవడమేంటని ప్రశ్నిస్తావేమో! ఈ కాలంలోనూ దయ్యాలు, భూతప్రేతలు, పునర్జన్మల గూర్చి కథలొస్తున్నాయి—కొద్ది రోజుల్లోనే పేదవాడు కోటీశ్వరుడవుతున్న కథలొస్తున్నాయి... పడవలాంటికారున్న హీరోయిన్ సైకిల్

కూడాలేని పేదవాన్ని ప్రేమించే కథలొస్తున్నాయి — కోటీశ్వరుడైన హీరో కూటికిలేని పేద యువతిని ప్రేమించి పెండ్లి చేసుకున్నట్లు రచనలొస్తున్నాయి — ఇప్పుడే ఇన్ని అవాస్తవిక, అభూత కల్పనతో కూడిన కథలొస్తున్నప్పుడుఎప్పుడో సృష్టింపబడ్డ కథలో రాజకుమారులు చేపలవేటకెళ్ళడం తప్పు కాదనుకుంటాను–అది వాస్తవమైన, అవాస్తవమైనా వాళ్ళు సరదాకే వేట కెళ్ళారనుకుందాం — అయినా మనకిక్కడ కావాల్సింది రాజకుమారులు వేటకెళ్ళడంకాదు చేపలు ఎండకపోవడానికి గల కారణాలు—"

"ఈ భేతాళుడు భలేవాడు .. నాకు తెలిసిన ప్రశ్నలే అడిగి మళ్ళీ మాయంకావాలని చూస్తున్నాడు పైగా తెలుసుకోవడానికో ఉపకథ చెప్పి ఆధారం ఇస్తున్నాడు..."

తనలో తాననుకొని జవాబులు చెప్పసాగాడు రమణయ్య...

"చేప ఎండకపోవడానికీ గడ్డిమోపు - ఆవు–గొల్లవాడు–అవ్వ–పిల్లవాడు .... చీమ మొదలైనవెలా కారణాంయినాయో గవర్నమెంటప్పుకు వడ్డీ తక్కువైనా షావుకారి వడ్డీతో సమానమవడానికి అనేక కారణాలున్నాయి - రైతునేరుగా బేంకుకో, తాలూకాఫీసుకోవెళ్ళి అప్పు మంజూరు చేయించుకోలేడు—స్వయంగా వెళ్ళినా రానీయరు–అతనికో పైరవీకారి కావాలి —అతనికొంత డబ్బివ్వాలి — పట్వారికి—గిర్దావరికి, బేంకు క్లర్కుకు ముడుపులివ్వాలి–పేషీకారి, అప్పు మంజూరుచేసే అధికార్ల మామూల్లుండనే వున్నాయి – వీళ్ళేకాకుండా సుంకరి, చెపరాశిలాంటి వాళ్ళున్నారు – వీళ్ళందరికీ లంచాలిస్తూ పోవడంవల్ల వడ్డిరేటు పెరుగుతుంగి_సమయానికి అప్పు తీర్చకపోతే అపరాధపు వడ్డి, జీపు పెట్రోలు ఖర్చు, బేంకధికార్ల బత్తా రైతే భరించాలి–

షావుకారు కొంతాలస్యమైనా ఊళ్ళోవాడు కాబట్టి ముఖంచూసి కొంత సహిస్తాడు- పంటపండినా, పండకపోయినా. రైతేస్థితిలోవున్నా బేంకు వాళ్ళు ముక్కుపిండి, ఉన్నవి అమ్మిచ్చి వసూలు చేస్తారు – అందుకే రామయ్య ప్రైవేటప్పే నయమని అప్పుడప్పుడనుకుంటాడు-

ఇక రామయ్య తర్వాత ఏం చేస్తాడన్నదానికి– బ్రతుకు దుర్భరమై వ్యవసాయాలు నడవక అందరూ రైతులేం చేస్తున్నారో అదే చేసాడన్నది సమాధానం–భూమిపైఎంత ప్రేమున్నా గుడ్లనీళ్ళు కక్కుకుంటూ ఉన్నది కోల్పోయి తన పిల్లలను ఏ బొగ్గుబావి పనికో పంపివుంటాడు– లేదా తన భూమిలో తనే కూలిపని చేస్తుంటాడు—"

రామయ్యకు మౌనభంగం కాగానే శవంతోసహ మాయమై చెట్టెక్కాడు భేతాళుడు-

[జీవగడ్డ ఫిబ్రవరి 86]

